Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com   22 బుధవారం జనవరి 2025   సంపుటి :2   సంచిక: 119   హైదరాబాద్   పేజీలు: 8   రూ.3/-




# నక్సల్స్ రహిత భారత్‌కు అడుగులు

## నక్సలిజానికి గట్టి దెబ్బ తగిలింది

## త్వరలోనే నక్సల్స్‌లేని భారత్ : అమిత్‌షా

**న్యూఢిల్లీ,జనవరి21(తెలంగాణ వీణ):**

చత్తీస్‌ఘడ్‌లోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మంగళవారం14 మంది నక్సలైట్లు మృతిచెందారు. ఆ మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. నక్సల్స్ రహిత భారత్ దిశగా కీలక అడుగు పడిందన్నారు.


మిగతా 2లో

# రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

## ఒకరు యువశక్తి...మరొకరు మహిళా శక్తి

## కీర్తించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**బెంగళూరు,జనవరి 21(తెలంగాణ వీణ):**



కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలను ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శక్తి స్వూరుపులగా కొనియాడారు. ప్రియాంక 'స్త్రీ శక్తి'కి, రాహుల్ గాంధీ 'యువ శక్తి'కి చిహ్నాలుగా పేర్కొన్నారు. కర్ణాటకలోని బెళగావిలో నిర్వహించిన 'గాంధీ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ప్రసంగించారు. 'స్వాతంత్ర్య పోరాటయోధులు కిత్తూరు రాణి చెన్నమ్మ, ఝాన్సీ లక్ష్మీ బాయ్‌తో ప్రియాంకను ప్రజలు పోల్చుకుంటున్నారు. ప్రియాంక స్త్రీ శక్తికి చిహ్నం. ఆమె ఎంతో దృఢమైన మహిళ. తన తండ్రి రాజీవ్ గాంధీ మరణం తర్వాత ఆమె తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చారు. బెళ గావి బిడ్డ కిత్తూరు రాణి చెన్నమ్మ గొప్ప మహిళ. ఆమె ప్రజల కోసం ఎంతో పోరాటం చేశారు. ప్రస్తుతం భాజపా, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రియాంక పోరాడుతున్నారు' అని ఖర్గే పేర్కొన్నారు. 'ప్రియాంక స్త్రీ శక్తికి.. రాహుల్ గాంధీ యువశక్తికి చిహ్నం. మేమంతా ప్రజల వెంటే ఉంటాం' అని అన్నారు. ఈ సందర్భంగా ఖర్గే ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేశారు. వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబమే లక్ష్యంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# యువత జీవితాలతో ఆడుకుంటున్న బిజెపి

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు

## ఘాటు విమర్శలు చేసిన రాహుల్

**న్యూఢిల్లీ,జనవరి 21(తెలంగాణ వీణ):**

భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీక్‌లను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ మార్చుకుందని ఆరోపించారు. 'భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పేపర్ లీక్ అయితే.. కచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు' అని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియో పోస్టు పెట్టారు. '28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా ప్రభుత్వం ఇంకా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ఇది కేవలం బిహార్‌కు సంబంధించిన సమస్య కాదు. యావత్ దేశానికి చెందిన సమస్య. అభ్యర్థుల నిరసనల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం' అని హామీ ఇచ్చారు. కాగా.. గతేడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.-



# ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం

## పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జనవరి 21(తెలంగాణ వీణ):**



ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని అన్నారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడికక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు.

# రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

## ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,జనవరి21(తెలంగాణ వీణ):**

ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు.


మిగతా 2లో

# శాసనసభల గౌరవం పెంచేలా చూడాలి

## అవసరమైతే ప్రవర్తనా నియమావళి నిర్దేశించాలి

## లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా పిలుపు

**పాట్నా,జనవరి 21(తెలంగాణ వీణ):**

శాసనసభల గౌరవం పరిరక్షణ నిమిత్తం రాజకీయ పార్టీలు తమ శాసనకర్తలకు ఒక ప్రవర్తన నియమావళిని నిర్దేశించాలని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా పిలుపు ఇచ్చారు. పాట్నాలో 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌లో మంగళవారం ఓమ్ బిర్లా ప్రసంగిస్తూ, రెండు రోజుల సంప్రదింపుల అనంతరం చర్చకు ప్రధాన కేంద్రంగా శాసనసభలను చేయాలని సభాపతులు తీర్మానించారని తెలియజేశారు.


మిగతా 2లో.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కాలుష్యంపై కానరాని హామీలు !

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప నేత అరవంఇద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకం కాబోతు న్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెళ్లి రాడం,. కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు వచ్చే నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశరాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్మాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజీవ్రాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచం లోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్దాలు, ఇవికాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజీవ్రాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజీవ్రాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు.అంతేగాని, ఢిల్లీ రూపురేఖల ను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు.గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజీవ్రాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడు తుంది. పైగా పలు రాష్టాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజీవ్రాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజీవ్రాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

మొదటి పేజీ తరువాయి

# భారతీయులకు ట్రంప్ పెద్ద షాక్

**వాషింగ్టన్,జనవరి21( తెలంగాణ వీణ):**

అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమించాల్సి ఉంటుంది. తాజాగా దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు' అని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం వలస విధానంపై తీసుకొనే చర్యలకు ఇది చిహ్నమని నిపుణులు చెబుతున్నారు. ఈసందర్భంగా అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఈ విధానం దాదాపు శతాబ్దకాలంగా అమలులో ఉంది. అక్రమ చొరబాటుదారులకు పుట్టిన పిల్లలకూ, టూరిస్టు లేదా స్టూడెంట్ వీసాపై వచ్చిన వారికి అమెరికాలో కాన్పు కాగా పుట్టిన పిల్లలకూ ఈ నియమం వర్తిస్తుంది. కాగా, ఈ విధానాన్ని రద్దు చేసే ప్రయత్నానికి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.

మొదటి పేజీ తరువాయి

## ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం

సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.ఎన్నికల ముందు హామీలిస్తం.. అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా.. పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని.. అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు.. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

## నక్సల్స్ రహిత భారత్‌కు అడుగులు

మన భద్రతా దళాలకు ఇది గొప్ప విజయమన్నారు. ఒడిశా-చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో.. సీఆర్పీఎఫ్, ఎస్ఓజీ ఒడిషా, చత్తీస్‌ఘడ్ పోలీసులు 14 మంది నక్సల్స్‌ను జాయింట్ ఆపరేషన్ ద్వారా మట్టుబెట్టారని, నకల్స్ రహిత్ భారత్ లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌తో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నట్లు కేంద్ర మంత్రి షా పేర్కొన్నారు. సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మృతిచెందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 14కు చేరినట్లు ఆయన చెప్పారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు జయరాం అలియస్ చలపతిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. చత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి భద్రతా దళాలను ప్రశంసించారు. 2026 మార్చి నాటికి చత్తీస్‌ఘడ్ నుంచి నక్సలిజాన్ని తరిమివేయనున్నట్లు చెప్పారు. సైనికుల సాధించిన విజయం అద్భుతమని, వారి సాహసానికి సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఏడాది చత్తీస్‌ఘడ్‌లో 40 మంది నక్సల్స్ మృతిచెందారు. బీజాపూర్ జిల్లాలో జనవరి 16వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతిచెందిన విషయం తెలిసిందే. గత ఏడాది చత్తీస్‌ఘడ్‌లోని భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.ం

## నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ గుండాల రాజ్యం

### సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపాటు

**సూర్యాపేట,జనవరి 21(తెలంగాణ వీణ):**

నల్లగొండ జిల్లాలో పోలీస్, కాంగ్రెస్ గుండాల రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహా పార్టీ శ్రేణుల అరెస్ట్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది. కేటీఆర్ ఫొటోచూసినా గులాబీ రంగు చూసినా వెంకట్ రెడ్డికి భయమవుతున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలను వదిలి కావాలనే మున్సిపాలిటీ అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చించేశారు. మంత్రి వెంకట్ రెడ్డి సోయిలో లేకుండా ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు.÷ంకట్ రెడ్డి మాటలు విని డ్యూటీ చేస్తే అధికారులు ఇబ్బందులు పడుతారన్నారు. పోలీస్ రాజ్యం అమలు చేస్తే చూస్తూ ఊరుకోం. పాలన ఇలానే కొనసాగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మంత్రి స్వయంగా ఫోన్ చేసి మాపై కార్యకర్తలను ఉసిగొల్పుతున్నాడు. మున్సిపాలిటీ లో కాంగ్రెస్ నాయకులకు ఏం పని అని ప్రశ్నించారు. చిల్లర దాడులు మమ్మల్ని ఆపలేవన్నారు. కాంగ్రెస్ పాపాల పుట్ట పలుగుతుంది. కాంగ్రెస్ రహిత తెలంగాణా కోసం నల్లగొండ నుంచే ఉద్యమం మొదలవుతుందన్నారు. కాంగ్రెస్ హఠావో తెలంగాణా బచావో నినాదం మొదలైంది. గుర్తుపెట్టుకోండి ..ఇప్పటికైనా మారకపోతే కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదన్నారు. గ్రామ సభల్లో కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడుతుంది. రెండు సార్లు ప్రజల దరఖాస్తులు తీసుకుని బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాల పై ప్రజల తిరుగుబడటం ఖాయమన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది

రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## శాసనసభల గౌరవం పెంచేలా చూడాలి

'శాసనసభల గౌరవం పరిరక్షణలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి. రాజకీయ పార్టీలు తమ శాసనకర్తల కోసం ప్రవర్తన నియమావళిని రూపొందించినపప్పుడే ఇది సాధ్యం అవుతుంది' అని బిర్లా స్పష్టం చేశారు. పలు శాసనసభలలో పదే పదే అంతరాయాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ వినియోగం ద్వారా శాసనసభల పని తీరులో మరింత సామర్థ్యాన్ని తీసుకురావలని కూడా సభాపతులు తీర్మానించినట్లు లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. 1947 నుంచి ఇప్పటి వరకు జరిగిన పార్లమెంటరీ చర్చలను రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్‌లో గుర్తించిన 22 భాషల్లో పార్లమెంట్ త్వరలో అందుబాటులోకి తీసుకురాగలదని బిర్లా ప్రకటించారు. శాసనసభలు కూడా 1947 నుంచి జరిగిన చర్చలను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో లభ్యమయ్యేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఇందు కోసం పార్లమెంటరీ సెక్రటేరియల్ నుంచి సాంకేతిక సహాయం అందజేయగలమని ఆయన హామీ ఇచ్చారు. అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌క బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ శాసన మండలి చైర్మన్ అవధేశ్ నారాయణ్ సింగ్ ప్రభృతులు హాజరయ్యారు.

## ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

### పక్కాగా తెలంగాణ భూ భారతి అమలు

### అధికారులతో సమీక్షలో సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,జనవరి 21(తెలంగాణ వీణ):**

తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టంలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని సిఎస్ శాంతికుమారి అన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 పై మంగళవారం సచివాలయంలో వర్క్ షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతో పాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంత మైన వ్యవసాయ భూ పరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్టాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గౌరవనీయులైన గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన,సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్ షాప్‌కు హాజరయ్యారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# తూంకుంట మున్సిపల్ వార్డు సభల్లో పాల్గొని మాట్లాడుతున్న మేడ్చల్-మల్కాజ్గిరి కలెక్టర్ గౌతమ్.





**తెలంగాణ వీణ,మేడ్చల్ జిల్లా :**

ప్రభుత్వం అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలకు ఆర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభలు, వార్డు సభల్లో ఉంచిన జాబితాల్లో ఏవైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పర్పల్లి వార్డు 2, బొమ్మరాశిపేటలో నిర్వహించిన వార్డు సభలను కలెక్టర్ మంగళవారం ఆకస్మీకంగా సందర్శించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు కంగారు పడకుండా ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రామ సభలు, వార్డు సభల్లో కూడా దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న ఆర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఎకరానికి రూ.12 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రెండు విడతల్లో సాలీనా రూ.12 2 వేలు అరదిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభల్లో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో వార్డు సభల్లో అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. అదే విధంగా శామీర్పేట మండలం అలియాబాద్, మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ, అనంతారం, లక్ష్మాపూర్, ఇద్రాస్పల్లి, తూంకుంట మున్సిపాలిటీలోని బాబాగూడ, బొమ్మరాశిపేట, 2, 9, 10,13వ వార్డుల్లో సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్రావు, శామీర్పేట తాసీల్దార్ యాదగిరిరెడ్డి, తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకటగోపాల్, ఎంపీడీవో మమతాభాయి, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, వ్యవసాయ అధికారి రమేశ్, ఆర్బి రాఘవ, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, శ్రీనివాస్, ఏఈ వైశంపాయి, ఏఈవోలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కమ్యూనిటి హాల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**తెలంగాణవీణ, కీసర :**

నాగారం మున్సిపల్ ప్రజలకు కావల్సిన మౌళిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు న్యూ హనుమాన్ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులతో రూ.18.50 లక్షలతో నిర్మించిన నూతన కమ్యూనిటి హాల్ ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.




# వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి

## - నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

**తెలంగాణవీణ, కీసర**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకుని , ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. ఈ నెల 26 నుండి ప్రారంభించే సంక్షేమ పథకాల లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల గురించి 1,2,3,4,5 మరియు 6 వ వార్డులో వార్డు సభలు ఏర్పాటు చేసారు. 5 వ వార్డులో జరిగిన వార్డుసభలో ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరారు. వార్డుల వారీగా అర్హుల జాబితా పై అభ్యంతరాలు గురించి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో పేరు రాని వారు వార్డు సభ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ వార్డు సభకు 5 వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ , అధ్యక్షత వహించారు.కమిషనర్ భాస్కర్ రెడ్డి,మేనేజర్ చంద్ర శేఖర్, వార్డు అధికారులు,పాల్గొన్నారు ప్రజా పాలన వార్డు సభను పరిశీలించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ...రాధికా గుప్తా ప్రజా పాలన వార్డు సభలను నాగారం మున్సిపాలిటీ పరిధి లోని 4 వ వార్డు ఆర్.యల్.నగర్ లో నిర్వహించిన వార్డు సభను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు




# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన బొజ్జ యాదగిరి బృందం

**తెలంగాణ వీణ, హైదరాబాద్..**

మినిస్టర్స్ క్వాటర్స్ లో (రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి) పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి చంద్రమౌళి మరియు వారి బృందంతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా చట్టంలో భాగంగా పొందుపరిచిన అంశాల ఆధారంగా సమస్యలతో ఇబ్బంది పడుతున్న పేద రైతులు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గృహ నిర్మాణాల ఏర్పాటులో ఇటువంటి పక్షపాత వైఖరి లేకుండా పారదర్శకంగా ఎంక్వాయిరీ చేసి అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నప్పటికీ కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి నిర్మాణం నోచుకోక నెల నెల విపరీతమైన అద్దెలు చెల్లిస్తూ, పేదవాడు బ్రతకడమే దినదిన గండంగా మారిన సందర్భంగా న్యాయ బద్ధంగా అట్టడుగు వర్గాల వారికి గృహ నిర్మాణంలో తోడ్పాటు అందించాలని కోరారు.ఈ అంశంపై మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర కార్యదర్శి భావండ్లపల్లి గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు, బిసి సంఘ రాష్ట్ర నాయకులు ఎదునూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# ఏంపీ ఈటల కు అయ్యప్ప ప్రసాదం...

**తెలంగాణవీణ, కీసర**

మల్కాజిగిరి ఏంపీ ఈటల రాజేందర్ ను నాగారం మున్సిపల్ కార్యదర్శి సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ మంగళవారం కలిసి శబరిమల అయ్యప్పస్వామి ప్రసాదాన్ని అందజేశారు. అయ్యప్ర స్వామి అశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీ నాయకులు విక్రమ్ రెడ్డికి జూపల్లి నరేష్ అయ్యప్ప ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో సూర్య శేఖర్ రెడ్డితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మాసంలో భాగంగా విద్యార్ధులకు ట్రాఫిక్ పై అవగాహన

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాసం దృష్ట్యా, శ్రీ సీతాఫల్మండి రవీంద్ర నగర్ చైతన్య టెక్నో స్కూల్ పిల్లలకు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ రాంబాబు ట్రాఫిక్ నియమ నిబంధనలపై పలు సూచనలు అవగాహన కల్పించారు.




# జూరాల డ్యామ్ నుంచి నీరు లీకేజీ

**మహబూబ్‌నగర్,జనవరి21(తెలంగాణ వీణ):**

ఓ వైపు కృష్ణా నదిలో నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్.. మరో వైపు ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడంతో వృధాగా కృష్ణమ్మ దిగువకు పోతున్నది. తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్‌లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. అయితే పాలకుల నిర్లక్ష్యం ప్రాజెక్టును వెంటాడుతున్నది. క్రస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది. వేసవి నాటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే జూరాలపై ఆధారపడిన ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది.

# ఏబీవీపీ ఖేలో భారత్ క్రిడోత్సవ్-2025 గోడ పత్రికను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరణ.

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఓయూ శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఖేలో భారత్ క్రిడోత్సవ్ గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు దృహన్, కార్యదర్శి శివ మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు శారీరకంగా, మానసికంగా దృఢమవ్వాలనే నిశ్చయంతో ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ్ 2025 తో ప్రతి విద్యార్థి గ్రౌండ్ బాట పట్టే విధంగా విద్యార్థి పరిషద్ ఆలోచిస్తుందన్నారు.ప్రస్తుత సమాజంలో కార్పొరేట్ విద్యతో విద్యార్థులంతా చదువుల వత్తిడి వల్ల గ్రౌండ్ కి ఆమెడ దూరం ఉంటున్న వైనం కానీ ప్రతి విద్యార్థికి చదువు ఎంత అవసరమో శారీరక శ్రమ కూడ అంతే అవసరం అన్నారు.వివేకానంద చెప్పినట్టు ఉక్కు నరాలు వజ్ర కండరాల యువకులు కేవలం మైదానాల్లో నిర్మించబడతారని కాబట్టి ఉస్మానియా యూనివర్సిటీ లోని ప్రతి విద్యార్థి దీనిలో భాగస్వాములై ఈ నెల 27 నుండి జరిగే క్రిడోత్సవ్ ను విజయవంతం చేయ్యాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సిటీ సెక్రెటరీ పృథ్వి తేజ,జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు,రాష్ట్ర కర్యాసమితి సభ్యులు కమల్ సురేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్,విద్యార్థి నాయకులు తోట శ్రీనివాస్,కోటి,శ్రీధర్, గౌతమ్,రమేష్,నిఖిల్,శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు...



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL



తెలంగాణ వీణ

# హైదరాబాద్

# ఓయూ సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల నిజమే అని నిర్ధారించిన యు జి సి ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలి.

## అక్రమంగా పదోన్నతులు పొందిన సీనియర్ ప్రొఫెసర్ జీతాలు, పెన్షన్లు ఆపేయాలి.

## అక్రమాలకు పాల్పడిన వారు స్వచ్ఛందంగా సీనియర్ ప్రొఫెసర్ షిప్ కి వదులుకోవాలి.

## ఎస్ ఎఫ్ ఐ- ఓయూ కౌన్సిల్.

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓయూ లో సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాల పుట్టను ఇటీవల యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సీనియర్ ప్రొఫెసర్ లుగా పదోన్నతులు పొందినా వారి ఆర్టికల్ లను పరిశీలించి అవి యుజిసి కేర్ లిస్టు, స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ లో లేవని నిర్ధారించింది కావున అర్హత లేకుండా సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతులు పొందిన వారిని తక్షణమే తొలగించి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు లెనిన్ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ ఓయూ లో సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతులు పొందిన వారిలో కొంతమందికి మూడు, నాలుగు, ఐదు ఆర్టికల్ ఉన్న సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతులు కల్పించారు. అందులో ఓయూ మాజీ వైస్ ఛాన్సలర్ , మాజీ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ అక్రమాలకు పాల్పడిన వారిలో ఉన్నారు. గౌరవప్రదమైన స్థానాల్లో ఉండి అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన వాళ్లు అధికార దుర్వినియోగానికి పాల్పడటం దుర్మార్గమని వారు అన్నారు. వీరే కాకుండా అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్ల గా పదోన్నతులు పొందిన వారిలో వివిధ కళాశాలల మాజీ, ప్రస్తుత ప్రిన్సిపల్స్, విభాగ అధిపతులు, పీఠాధిపతులు కూడా ఉన్నారు అని వారు తెలిపారు. వారందరి పైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

**కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీం ప్రకారం ఒక ప్రొఫెసర్ సీనియర్ ప్రొఫెసర్ కావాలంటే అర్హత:**

ప్రొఫెసర్ గా పదేళ్ల అనుభవం.

యుజిసి కేర్ లిస్టు, స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ కనీసం పది ప్రచురణలు కలిగి ఉండాలి. అతని/ఆమె పర్యవేక్షణలో ఇద్దరు విద్యార్థులు పీహెచ్డీ డిగ్రీ పొంది ఉండాలి.

పై అర్హతలు లేకుండా సీనియర్




ప్రొఫెసర్ లుగా పదోన్నతులు పొందిన వారు స్వచ్ఛందంగా వారి సీనియర్ ప్రొఫెసర్షిప్ ని వదులుకోవాలి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం.

**డిమాండ్స్:**

తక్షణమే అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్ లుగా పదోన్నతులు పొందిన వారిని తొలగించి వారిపైన చర్యలు తీసుకోవాలి. సీనియర్ ప్రొఫెసర్ల అక్రమాలపై నియమించిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్ట్ని తక్షణమే (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఉస్మానియా యూనివర్సిటీ) వారు బహిర్గతం చేయాలి. అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్ లుగా పదోన్నతులు పొంది ఇప్పటివరకు అర్జించిన జీతాన్ని తిరిగి యూనివర్సిటీ రికవరీ చేయాలి. ఇప్పటికైనా స్వచ్ఛందంగా సీనియర్ ప్రొఫైల్ షిప్ కి వదులుకొనిలేనియెడల భవిష్యత్తులో ఓయూ వైస్ ఛాన్స్ లర్ ఛాంబర్ ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ సహాయ కార్యదర్శి భగత్, హైదరాబాద్ సహాయ కార్యదర్శి కళ్యాణ్, నాయకులు వంశీ, అరుణ్ పాల్గొన్నారు.

# ఎంపి ఈటల రాజేందర్ దాడి అమానుషం దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

**తెలంగాణ వీణ/తార్నాక:**

మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ వాస్తవాలు తెలుసుకోకుండా తమపై దాడులకు దిగడం తమను ఎంతగానో బాదిస్తుందని శ్రీహర్ష కన్స్ట్రక్షన్స్ మెనేజింగ్ పార్టనర్స్ ఆలూరి వెంకటేష్, ఆలూరి విజయభాస్కర్ అన్నారు. ఎంపి తన అనుచరులతో విచక్షణా రహితంగా మాపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఏకశిలానగర్ వెంచర్ బాదితులు మంగళవారం తార్నాకలో సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంపి ఈటల రాజేందర్ ఎంపి స్థాయిని మరిచిపోయి వీధి రౌడీలా వ్యవహరించారని మండిపడ్డారు. రక్త స్రావం వచ్చేలా దాడి చేయడంతో తమ వ్యక్తులు తీవ్రగా గాయపడ్డారని తెలియజేశారు. కబ్జాకు పాల్పడుతున్న వారికి ఈటల రాజేందర్ సహకరించడం దుర్మార్గం అన్నారు.తమ భూమిలోకి రావడం ఎంతో బాధ కల్గించిందన్నారు. ఏకశిలా నగర్ భూములకు యజమానులం తామే అని పేర్కొన్నారు. ఈ వెంచర్కు సంబంధించిన డాక్యూమెంట్లు అన్ని పక్కాగా ఉన్నాయని తెలిపారు. అన్ని న్యాయస్థానాల్లో తీర్పు మాకుల అనుకూలంగా వచ్చిందని వివరించారు. భూ యజమానులమైన తమను రియలేస్టేట్ బ్రోకర్లుగా చిత్రీకరిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. శ్రీ హర్ష కన్స్ట్రక్షన్కు సంబంధించిన సర్వే నెంబర్ 739,740,741,742 అని తెలిపారు. ఘట్కేసర్ మండల పరిధి కొర్రెముల గ్రామంలో 47 ఎకరాల 25 గుంటల భూమిని 2007 లోనే ప్రభుత్వం ద్వారా మ్యుటేషన్ పొందామన్నారు. ఇందుకు సంబంధించిన 7 ఏకాల పట్టా పాస్ బుక్ ప్రభుత్వమే జారీ చేసిందన్నారు. సర్వే నెంబర్ 743 నుంచి 747 వరకు రద్దు చేయబడిన అక్రమ లేఅవుట్లలోని ప్లాట్లను తక్కువ ధరకు కొని ప్రజలను మోసగించి




ఎక్కువ మొత్తంలో లాబాలను గడించిన వ్యక్తులు కుట్రలు పన్ని తమ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమ భూములపై కన్నేసిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈటల రాజేందర్పై పోలీసులకు ఫిర్యాదు చేశామని వెంకటేష్ తెలియజేశారు.







# కౌకూర్ అభివృద్ధి పురోగతికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రాధాన్యత ...

**తెలంగాణవీణ , ఆల్వాల్ :**



కౌకూర్, భరత్ నగర్ ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించేందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ ఇక్కడి కాలనీల అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నారని స్తానిక కాంగ్రెస్ నాయకులు ,సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ పెర్కొన్నారు . మంగళవారం జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్ మార్గదర్శకత్వంలో భరత్ నగర్లోని రోడ్ల మరమ్మతులకు కొలతలు చేపట్టారు, కౌకూర్ ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తగిన చర్యలకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పిల్లలు ,సీనియర్ సిటిజన్ల సులువుగా ప్రయాణం చేసేందుకు , నివాసితులందరికీ సురక్షితమైన సౌకర్యవంతమైన కొత్త రహదారిని నిర్మించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. కార్పొరేటర్ జితేంద్ర నాథ్ , జిహెచ్ఎంసి డిఈ మహేష్, ఏ ఈ రావల్లి లు సహకారిస్తున్నందుకు స్తానికులు ధన్యవాదాలు.తెలిపారు.



# చిలుకూరు ఆలయంలో ప్రియాంక

**హైదరాబాద్,జనవరి 21(తెలంగాణ వీణ):**



ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా హైదరాబాద్ నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. బాలాజీ ఆశీస్సులతో కొత్త ప్రయాణం మొదలు పెడుతున్నట్లు తెలిపారు. లాస్ ఏంజెలెస్ నుంచి ఆమె కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వచ్చిన సంగతి తెలిసిందే. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కించనున్న ఐూఓః29 (వర్కింగ్ టైటిల్)లో ప్రియాంక హీరోయిన్గా ఎంపికయ్యారంటూ ఇటీవల వార్తలొచ్చాయి. ఆ ప్రాజెక్టు కోసమే ఆమె హైదరాబాద్ వచ్చారంటూ నెట్టింట చర్చ జరిగింది. ఆ సినిమాని ఉద్దేశించే కొత్త ప్రయాణమని చెప్పినట్టు పలువురు సినీ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.




# ప్రజావాణికి మొత్తం 5736 దరఖాస్తులు రాక

**హైదరాబాద్,జనవరి 21(తెలంగాణ వీణ):**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 132, విద్యుత్ శాఖ కు సంబంధించి 131, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్న అక్రమ నిర్మాణదారులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్ :**

జిహెచ్ఎంసి పరిధిలోని మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్లే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని నగర ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు విధుల పట్ల పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్లే కోర్టులకు తప్పుడు సమాచారం ఇచ్చి స్టే లు తెచ్చుకొని అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా చేస్తున్నారని మున్సిపల్ శాఖకు సంబంధించిన కేసులను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేసుకుంటూ కోర్టులను ఆశ్రయించి తప్పుడు సమాచారం ఇచ్చి అక్రమ నిర్మాణదారులు స్టే తీసుకురావడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు దానిని అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తున్నారనేది బహిరంగ రహస్యంగా మారింది. దీనికి తోడు టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారం ఉండడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తూ జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆదాయం పూర్తిగా అవినీతి అధికారుల జేబుల్లోకి వెళ్తుంది. ఇదే కాకుండా కోర్టుని తప్పుదోవ పట్టించి కోర్టు స్టేలు తీసుకువస్తున్న అక్రమ నిర్మాణదారులకు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు పూర్తిగా సహకరించడం పరిపాటిగా మారింది. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కోర్టు లో కౌంటర్ వేసి సమయానికి హాజరు అయ్యి న్యాయస్థానం ముందు పెడితే స్టే వెకెట్ అవుతుంది. కానీ అలా జరగదు కనీసం కౌంటర్ వేయడానికే కొన్ని నెలలు గడిచిపోతుంది ఇక దానికి తోడు టౌన్ ప్లానింగ్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులకు ఆ అక్రమ నిర్మాణం యొక్క పూర్తి ఆధారాలు క్యాంటీన్ కౌన్సిల్ సభ్యులకు ఇవ్వాలి. ఇలా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల నిర్లక్ష్యం అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వడం లేదంటూ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు చెబుతారు ఇలా ఇద్దరి మధ్యలో ఒక మంచి అవగాహన ఒప్పందం ఉండడం వల్ల అక్రమ నిర్మాణ దారుని ఇద్దరు కలిసి తమ శాయశక్తుల కాపాడుకుంటూ వస్తుంటారు ఫిర్యాదుదారులకు మాత్రం ఏదో ఒక సమాధానం చెబుతూ అక్రమ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇలా కాలక్షేపం చేసుకుంటూ పోతారు దీన్ని వెనుక మనకు జీవనాధారమైన ప్రభుత్వానికి నష్టం కల్పిస్తున్నామని ఏ ఒక్క పక్క ఆలోచన ఉండకపోవడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ దందాగా మారిందని దీని వెనక కోట్ల వ్యవహారం నడుస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా జరగడం వల్ల స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కోర్టు ఇచ్చిన సమయానికి కావాలని గైహాజర్ కావడం సర్వసాధనంగా మారుతుంది. ఇలా అక్రమ నిర్మాణదారులతో అధికారులు అంతర్గత ఒప్పందాలు చేసుకోవడం వల్లే సమాధానాలు ఇవ్వకపోవడం కోర్టుకు గైహాజరు కావడం ఇలా చేస్తూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో కోర్టును ఆశ్రయించి తప్పుడు సమాచారంతో స్టే లు తీసుకొచ్చి అనేకమంది అక్రమ నిర్మాణాలు చేసుకున్న సంగతి ఉన్నత అధికారులకు తెలిసి కూడా ఎందుకు ఉపయోగపడని స్టాండింగ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసి వాళ్లకు జీతాలు కానీ కేసులకు ఇంత అని ఒక ధరను నిర్ణయించి ఇస్తూ ఉన్నారు. దానివల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల పై ఎవరికి అజమాషి చేయలేకపోవడంతో వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహరించడం సర్వసాధారంగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సరైన సమయానికి కోర్టుకు వాస్తవాలు తెలపడంతో పాటు న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇచ్చి స్టే తీసుకొని అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్న విషయం న్యాయస్థానం దృష్టికి ఎందుకు తీసుకు రావడం లేదని ఇలా తీసుకువస్తే కోర్టు ను తప్పుదోవ పట్టించి స్టే తీసుకున్నందుకు వాళ్లను కూడా కోర్టు శిక్షిస్తుంది కదా మరి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎందుకు ఇలా చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆలోచనలు డిప్యూటీ కమిషనర్లకు, జోనల్ కమిషనర్లకు, జిహెచ్ఎంసి కమిషనర్లకు రావడం లేదా.? మరి వస్తే ఎందుకు అమలుపరచడం లేదు అంటే వాళ్ల కనుసైగల్లోనే జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విధంగా చేస్తే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క అక్రమ నిర్మాణం కూడా జరగదు కానీ ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకొని ప్రభుత్వానికే అన్యాయం చేస్తున్నారని స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులపై, టౌన్ ప్లానింగ్ అధికారులపై అనేక ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సమయంలో అక్రమ నిర్మాణదారులకు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు పూర్తిగా సహకరించి లంచాలు తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని ఇలా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అధికారుల అవినీతి అక్రమాల వల్లనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కోర్టును తప్పుదోవ పట్టిస్తుంది కూడా ఏసీపీలు, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు అన్న ఆరోపణలో ఉన్నాయి. ఇదే కాకుండా అక్రమ నిర్మాణదారుడు కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి స్టే తీసుకువస్తే ఆ స్టే ని ఎత్తివేయడానికి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కనీసం కౌంటర్ దాఖలు చేయడానికి నెలలు గడిపేస్తూ అక్రమ నిర్మాణం పూర్తయ్యే వరకు అలా అలా కాలక్షేపం చేస్తూనే ఉంటారని దాని వెనక ఓ పెద్ద వ్యవహారమే నడుస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా కావాలని కాలక్షేపం చేస్తూ చివరికి జడ్జీలకే విసుగు తెప్పించిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయని అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులకు టౌన్ ప్లానింగ్ ఏసీపీలు సహకరించడంతో ఇద్దరి కనుసైగల్లోనే ఓ అంతర్గత ఒప్పందం జరిగి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల బాధ్యతారాహిత్యం తో కూడిన నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి రావలసిన కోట్ల ఆదాయం పక్కదారి పడుతుండటంలో ఎలాంటి సందేహం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి కి చట్టపరమైన సమస్యలు వస్తే పరిష్కరించి వెంటనే స్పందించవలసిన స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నెలలు గడుస్తున్న కోర్టుకు వెళ్లారని దానికి తోడు వీళ్ల ప్రైవేటు కేసులు కూడా తీసుకోవడంతో వాటిపై ఉన్నంత శ్రద్ధ స్టాండింగ్ కౌన్సిల్ కేసులపై పెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి సంబంధించిన కేసులపై వెంటనే స్పందించరు కౌంటర్ వేయరు మరి వీరిని నియమించుకోవడంలో ప్రభుత్వానికి ఎలాంటి ఉపయోగముందో మరి వీరితో ప్రభుత్వానికి న్యాయం జరగనప్పుడు నియమించుకోవడం ఎందుకన్నా విమర్శలు వినిపిస్తున్నాయి. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులకు ఒక్క స్టేని వెకెట్ చేయించ లేనప్పుడు వాళ్ల ప్రభుత్వానికి నష్టం కలుగుతుందా.? లాభం కలుగుతోందా.? దాని వెనుక వారికి ఎంత లాభం వస్తుంది. ఇటు ప్రభుత్వం ఇచ్చే జీతం అటు మరోరకంగా ఆదాయం ఇలా వీళ్ళ ద్వారా ప్రభుత్వానికి నష్టమే తప్ప ఎలాంటి ఉపయోగం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైన సక్రమంగా న్యాయబద్ధంగా విధులు నిర్వహించే స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులను ప్రభుత్వం నియమించుకోవాలని లేని పక్షంలో ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ఇదే కాకుండా జిహెచ్ఎంసి పరిధిలో సర్కిళ్లకు ఉన్న స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు వారానికి ఒక్కసారైనా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటే ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని ప్రజలు సూచిస్తున్నారు. లేని పక్షంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్ల ప్రభుత్వానికి ఎప్పుడు నష్టమే తప్ప లాభం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.




**-మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కౌంటర్ కావాలని వేయరు**

**కోర్టుకు తప్పుడు సమాచారం ఇస్తున్న అక్రమ నిర్మాణదారులపై చర్యలు ఉండవా.?**

**కోర్టు స్టే ల పేరుతో జిహెచ్ఎంసి అధికారుల సిబ్బంది భారీ సంపాదన**

**స్టే పేరు చెప్పి కాలక్షేపం చేస్తూ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్న ఏసీపీలు**

**స్టాండింగ్ కౌన్సిల్ ఏసిపిల అనుసైగాల్లోనే అక్రమ నిర్మాణాల జోరు**

# జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ వివాదం

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**హైదరాబాద్,జనవరి21(తెలంగాణ వీణ):**

నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ మినిస్టర్ ఫోటోలను లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎక్కడా కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.

# సిఎం మమతవి తొందరపాటు చర్య

## ఆర్జీకర్ మృతురాలి తండ్రి ఆరోపణలు

**కోల్‌కతా,జనవరి 21(తెలంగాణ వీణ):**

ఆర్జీకర్ ఘటన లో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. సర్కారు తీరును మృతురాలి తండ్రి తప్పుపట్టారు. ఈ వ్యవహారంలో సీఎం మమతా బెనర్జీ తొందరపాటు చర్యలు అవసరం లేదని అన్నారు 'రేపు మాకు తీర్పు కాపీ వస్తుంది. దానిని పరిశీలించిన తర్వాత ఏమి చేయాలో నిర్ణయించుకుంటాం. అప్పటివరకు సీఎం మమతా బెనర్జీ తొందరపాటు చర్యలు తీసుకోకూడదు. ఆమె ఎన్నో మాటలు చెప్పి.. సాక్ష్యాలను తారుమారు చేశారు. వాటిని తారుమారు చేసిన వారిలో పోలీస్ కమిషనర్, ఇతరుల ప్రమేయం ఉంది. ఇవన్నీ మమత చూడలేదా..?' అని సూటిగా ప్రశ్నించారు. సీబీఐ సరైన సాక్ష్యాధారాలు సమర్పించలేక పోవడం వల్లే..స్థానిక కోర్టులో జీవిత ఖైదు పడినట్లు భావిస్తున్నామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలకు కారణమైన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌కు న్యాయస్థానం సోమవారం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. మరణించే వరకూ జైలు జీవితం గడపాలని పేర్కొనింది. దోషికి రూ.50 వేల జరిమానా కూడా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించింది. గత ఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్.జి.కర్ ప్రభుత్వ ఆసుపత్రి-వైద్య కళాశాల సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసులో శనివారం న్యాయస్థానం పౌర వాలంటీర్ సంజయ్‌ను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. సోమవారం అతనికి శిక్ష ఖరారు చేసింది. ఈ తీర్పుపైనే బెంగాల్ ప్రభుత్వం కలకత్తా హైకోర్టుకు వెళ్లింది.ర

# కుబేరలో బిచ్చగాడి పాత్రలో ధనుష్

## దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడి

**హైదరాబాద్,జనవరి 21(తెలంగాణ వీణ):**

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కుబేర' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి శేఖర్ కమ్ముల ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ కథ ధనుష్‌కు చెప్పడానికి కాస్త సంకోచించినట్లు ఆయన తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'కుబేర' కథ సిద్ధమైంది. బిచ్చగాడి పాత్ర గురించి ధనుష్‌కు ఎలా చెప్పాలా?అని కాస్త సంకోచించా! ఎందుకంటే అసలు నేను ఆయనకు తెలుసో లేదోనన్న అనుమానం కూడా నన్ను వెంటాడింది. నేను ఆయనకు ఫోన్ చేయగానే, ధనుష్ నన్ను ఆశ్చర్యపరిచారు. నేను తీసిన వాటిలో ఆయన ఫేవరెట్ మూవీలు, అందులోని సన్నివేశాల గురించి మాట్లాడటం మొదలు పెట్టారు. ధనుష్‌లాంటి నటుడితో పనిచేయడం సంతోషంగా ఉంది' అని శేఖర్‌కమ్ముల చెప్పుకొచ్చారు.ఇక వరుస చిత్రాలతో బిజీగా ఉన్న రష్మిక కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. ఆమె గురించి మాట్లాడుతూ.. 'రష్మిక చాలా కష్టపడతారు. ఈ కథ చెప్పడానికి వెళ్లినప్పుడు ముంబయిలో ఆమె 'యానిమల్' మూవీ డబ్బింగ్ చెబుతున్నారు. అదే సమయంలో 'పుష్ప2' షూటింగ్ కూడా జరుగుతోంది. ముంబయి నుంచి హైదరాబాద్‌కు విరామం లేకుండా ప్రయాణిస్తూనే ఉన్నారు. 'కుబేర' సెట్‌కు వచ్చినప్పుడు ఒక్కరోజు కూడా ఆమెలో నీరసం, నిస్సత్తువ కనిపించలేదు. నిజంగా ఆమె ఒక మెరుపు. ఇందులో మీ పక్కింటి అమ్మాయిగా రష్మిక కనిపిస్తారు. ఇప్పటివరకూ రష్మిక, ధనుష్ కలిసి నటించడం చూడలేదు. ఇందులో వారి స్క్రీన్ ప్రజెన్స్ చాలా కొత్తగా ఉంటుంది' అని శేఖర్ కమ్ముల అన్నారు.ఇదొక భిన్నమైన సోషల్ డ్రామా కథాంశంతో తెరకెక్కుతున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ఇందులో ధనుష్ మునుపెన్నడూ చేయని కొత్త పాత్రలో కనిపించనున్నారు. రాజకీయాంశాలకూ ఇందులో పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. పైకి బిచ్చగాడిగా (ధనుష్) కనిపిస్తున్న వ్యక్తి ఎవరు? అతను ఎందుకు అలా మారాల్సి వచ్చింది? అతని నేపథ్యం ఏంటన్నది ఆసక్తికరంగా చూపించబోతున్నారు. నాగార్జున ఇందులో ఈడీ అధికారి పాత్ర పోషిస్తున్నట్లు టాక్.




# సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ

## ఎమ్మెల్యే గోపీనాథ్ తీరుపై కార్పొరేటర్ల ఆగ్రహం

**హైదరాబాద్,జనవరి 21(తెలంగాణ వీణ):**



నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి , మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.

# మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ ఎన్నికలు

## ఆప్ ప్రజాదరణకు గండికొట్టేలా బిజెపి యత్నాలు

## సిఎం అభ్యర్థిని ప్రకటించడంలో పార్టీల వైఫల్యం

న్యూఢిల్లీ,జనవరి21(తెలంగాణ వీణ):

ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితుల్లో ఢిల్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అధికార పార్టీకి ఎదురులేని నాయకుడైనప్పటికీ చట్టపరమైన చిక్కుల కారణంగా వారు ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చెప్పలేకపోతున్నారు. బిజెపి, కాంగ్రెస్ రెండింటికీ దేశ రాజధానిలో తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడానికి ప్రజాదరణ పొందిన లేదా బలమైన నాయకుడే లేరు. స్థానిక నాయకత్వం లేకపోవడంతో, వారు ఓటర్లను ఆకర్షించడానికి బయటి నుండి 'దిగుమతి చేసుకున్న' నాయకులు లేదా తమ హైకమాండ్‌లపై ఆధారపడుతున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి చాలా ముందుగానే తన అభ్యర్థులందరినీ ప్రకటించడం ద్వారా ఆప్ సౌకర్యవంతమైన స్థితిలో ఉండగా, అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ చివరి వరకు తికమకపడుతున్నాయి. అంతర్గత కలహాలు, బలమైన అభ్యర్థులను గుర్తించడంలో అనిశ్చితి వారి ఎంపికలను కష్టతరం చేశాయి. మొదట్లో, బిజెపి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని సిఎం అభ్యర్థి కాబోతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల బలమైన వ్యూహాత్మక నిర్వహణతో హర్యానా, మహారాష్ట్రలలో గొప్ప ప్రయోజనం పొందిన తర్వాత, బిజెపి ఇప్పుడు సొంతంగా సిఎం అభ్యర్థులను ప్రకటించే సాహసం చేయలేకపోతోంది.మాజీ ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడిని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించడం ద్వారా బిజెపి గతంలో ఒకసారి తప్పటడుగు వేసింది. ఓటర్లను లేదా బిజెపి కేడర్‌ను కూడా ఆమె ఉత్సాహపరచడంలో విఫలమయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఎన్నికల తర్వాత, ఆమె ప్రజాజీవితంలో ఎక్కడా కనిపించలేదు. అరవింద్



కేజ్రీవాల్

అధికార ఆప్‌కి కిరీటం లేని నాయకుడు కావడంతో సాధారణంగా అందరూ ఆ పార్టీ ముఖ్యమంత్రిగా భావిస్తున్నప్పటికీ ఆయన చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆయన అధికారిక ఫైళ్లపై సంతకం చేయలేరు లేదా సిఎం కార్యాలయంలోకి ప్రవేశించలేరు.దానితో ఆయనను తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆప్ చెప్పలేకపోతున్నది. దానితో బిజెపి మార్గంలో ఆప్ కేజ్రీవాల్, సిఎం ఆతిశీ అనే డబుల్ ఇంజిన్ సర్కార్‌ను ప్రస్తావిస్తున్నారు. కేజ్రీవాల్ ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రజలను 'ద్వేషిస్తున్నాడని' ఆరోపించడంపై దృష్టి సారించారు. ఉత్తరప్రదేశ్, బీహార్ నుండి తీసుకువచ్చిన నమోదిత ఓటర్లలో అకస్మాత్తుగా, వివరించలేని పెరుగుదల ఉందని ఆప్ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడాన్ని వారు ఈ విధంగా ఉపయోగించుకునే ప్రయత్నాలు చేశారు. ఏదో ఒక దుష్ప్రచారంతో ఆప్‌ను ఆత్మరక్షణలో పడవేసి ప్రయత్నం కాకుండా నేరుగా ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునే విధంగా బిజెపి ప్రచారం చేయలేకపోతున్నారు. చివరకు ప్రధాన మంత్రి సైతం వ్యక్తిగత విమర్శలతో కేజ్రీవాల్ ప్రభావం ప్రజలపై తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

# కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం

## పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్ షూట్

కాళేశ్వరం,జనవరి21(తెలంగాణ వీణ):

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా ఆలయంలో సెల్‌ఫోన్‌తోనే ఫొటోలు, వీడియోలు చిత్రీకరించనివ్వరు. అలాంటిది ప్రముఖ పుణ్యక్షేత్రంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. గుడి తలుపులు మూసేసి మరీ గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం దర్శనానికి వచ్చిన భక్తులను సైతం బయటే నిలిపివేయడం గమనార్హం. ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను నిలిపివేసి మరి ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ ఆలయం ఉంది. త్రిలింగాల్లో ఇది ఒక ప్రదేశం (ద్రాక్షారామం, శ్రీశైలం). కాళేశ్వరాలయానికి ముక్తేశ్వరాలయం అని పేరు. ఈ ఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడినవి.ఒక శివలింగానికి కాళేశ్వరుడు, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉంది (అది ప్రస్తుతం లేదు). ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. తెలంగాణలో ప్రసిద్ధక్షేత్రంగా అభివృద్ధి చెందిన దేవాలయం ఇది. కాబట్టి విద్యానాథుడు దీన్ని త్రిలింగ దేశానికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.



# కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

## 16కు చేరిన నక్సల్స్ మృతుల సంఖ్య

ఛత్తీస్‌ఘడ్,జనవరి21(తెలంగాణ వీణ):

ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కులారీ ఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం ఉదయం కూడా ఎదురుకాల్పులు జరిగాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 16 మంది మావోలు హతమయ్యారు సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది మృతిచెందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 16కు చేరినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. అతడిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. ఇక ఇప్పటి వరకు ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 40 మంది నక్స్ మృతిచెందారు. గత ఏడాది భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.

# గ్రామ సభలను విజయవంతం చేయాలి

## : కాంగ్రెస్ ఇంచార్జి సునీల్ కుమార్ రెడ్డి

తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ నియోజకవర్గం లో 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన రెండో విడత గ్రామసభలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కొత్తగా రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ గృహాలు రేషన్ కార్డు జారీ ఎంపికపై గ్రామసభలు జరుగుతాయని, అరులైన ప్రతి ఒక్కరికి ఆయా పథకాల లబ్ది చేకూరేలా ఎంపిక ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. జాబితాలో పేరురాని అర్హులు దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

G9 TV
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
తెలుగు
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ట్రంప్ దూకుడు నిర్ణయాలు

## పలు అంశాలపై కీలక ఆదేశాలు-దస్త్రాలపై వెనువెంటనే సంతకాలు

వాషింగ్టన్,జనవరి21(తెలంగాణ వీణ):

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు రావడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, దేశంలో వాక్ స్వాంతంత్యం÷-రపై ఉన్న సెన్సార్ తొలగింపు, కొన్ని రోజులపాటు అధికారులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ఉత్వర్వులు జారీ చేశారు. జో బైడెన్ ప్రభుత్వం జారీ చేసిన దాదాపు 78 నిర్ణయాలను రద్దుచేస్తూ డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ జారీ చేశారు. చైనా నుంచి పనామా కాలువను తిరిగి చేజిక్కుంచుకుంటామని స్పష్టం చేశారు. దాంతో చైనాతో వివాదానికి ముగింపు పలికే ప్రసక్తే లేదనే సంకేతాలు వచ్చాయి. కొన్ని ఉత్వర్వులు జారీ చేసిన అనంతరం ట్రంప్ కొన్ని పెన్నులను గాల్లోకి విసరగా అక్కడున్న వారు వాటిని అందుకునేందుకు పోటీ పట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లుగా ప్రకటిస్తూ ఉత్వర్వులపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలిరోజే డబ్ల్యూహెచ్‌వోతో సంబంధాలను తెంచుకోవడం ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలతో ఒకటి. మెక్సికో గల్ఫ్‌ను అమెరికా గల్ఫ్‌గా పేరు మార్చే పక్రియ ప్రారంభ మైంది. ఇందుకు సంబంధిచిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, కెనడాలపై ఉక్కుపాదం మోపారు. ఫిబ్రవరి 1 నుంచి మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం పన్నులు విధిస్తూ ట్రంప్ ఉత్వర్వులు జారీ చేశారు. సరిహద్దులో అక్రమ వలసల్ని నివారించకపోతే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటానని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. గతంలో అమెరికాలో జన్మించే పిల్లలకు దేశ పౌరసత్వం లభించేది. ఈ చట్టాల్లో సవరణ తీసుకొస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. దేశంలోకి తల్లిదండ్రులు అక్రమంగా ప్రవేశిస్తే.. వారికి జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇవ్వకూడదని ప్రకటించారు. ఇప్పటివరకూ దేశంలోకి అక్రమంగా వచ్చిన వారికి పుట్టిన సంతానానికి సైతం పౌరసత్వం లభించేలా ఉన్న అమెరికా చట్టాలలో ట్రంప్ ప్రభుత్వం మార్పులు తీసుకొస్తుంది. అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ ఎన్నిక అనంతరం క్యాపిటల్ లో జరిగిన దాడి కేసులో ఇరుక్కున్న రిపబ్లికన్లకు ఊరట కల్పించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణం చేసన ట్రంప్




ఎన్నికల హామీ మేరకు 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి క్షమాభిక్ష కల్పిస్తూ, వారిపై పెండింగ్‌లో ఉన్న కేసులు కొట్టివేయాలని అటార్నీ జర్నల్‌ను ఆదేశించారు. బైడెన్ హయాంలో దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై కొంతమేర నియంత్రణ ఉండేది. చట్టప్రకారం హద్దు దాటి మాట్లాడేందుకు అవకాశం లేదు. తాజాగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ దేశంలో వాక్ స్వాతంత్యం÷-రపై సెన్సార్ తొలగిస్తూ సంతకం చేశారు. చైనా ఆధీనంలో ఉన్న పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ప్రకటించారు.

పరిపాలనలో తనకు పూర్తి నియంత్రణ వచ్చే వరకు అధికారులు సొంతంగా ఎలాంటి ఆదేశాలు జారీ చేయకుండా ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

## డిప్యూటీ సీఎం భట్టి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రజలు ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని, విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు



చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తును విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి ఉత్తం తెలిపారు.




# నేటి నుంచి భారత్-ఇంగ్లాండ్ టీ20 సిరీస్

## కోల్‌కతా వేదికగా జరగనున్న తొలి టీ20 మ్యాచ్

## ముమ్మరంగా సాధన చేస్తున్న ఇరు జట్లు

గంభీర్ హెడ్‌కోచ్‌గా నియమితుడయ్యాక భారత్ రాణించిన ఫార్మాట్ ఏదైనా ఉందంటే అది టీ20 ఫార్మాటే. వన్డేల్లో ఆడిన మూడు మ్యాచులలోనూ ఓడిపోయింది. టెస్టుల్లోనూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో సిరీస్ కోల్పోయింది. ఇక మరో నెల రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. గంభీర్ కోచ్‌గా కొనసాగాలంటే.. ఆ టోర్నీతో పాటు.. ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లో భారత్ సత్తాచాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే సూర్యకుమార్ నేతృత్వంలోని భారత జట్టు.. ఇంగ్లాండ్ జట్లు అక్కడికి చేరుకుని ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. టీ20 ఛాంపియన్ హోదాలో భారత్.. జట్టు నిండా హిట్టర్లతో ఇంగ్లాండ్ బరిలోకి దిగుతోంది. దీంతో ఈ సిరీస్‌లో భారీ స్కోర్లు నమోదవుతాయనే అంచనాలు ఉన్నాయి. గతేడాది టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత కెప్టెన్ రోహిత్, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీలు ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. దీంతో జట్టు మొత్తం పూర్తిగా కుర్రాళ్లతో నిండిపోయింది. బౌలర్లు ఎవరనేది చూడకుండా బంతి పడటమే ఆలస్యం.. స్టాండ్స్‌లోకి పంపించాలనే లక్ష్యంతో భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. టీ20 ప్రపంచకప్ తర్వాత భారత్ 11 మ్యాచ్‌లు ఆడగా.. అందులో ఏడు సార్లు 200 పైచిలుకు స్కోరు నమోదు చేయడం గమనార్హం. టెస్టుల్లోనే బజ్‌బాల్ ఆటతో పరుగుల వరద పారించిన ఇంగ్లాండ్ జట్టు.. టీ20ల్లో అంతకుమించి సత్తాచాటాలని భావిస్తోంది. కేవలం టెస్టులకే కోచ్‌గా ఉన్న మెక్‌కల్లమ్ ఇప్పుడు పరిమిత ఓవర్ల జట్టుకు కూడా కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. దీంతో అతడి నేతృత్వంలో ఆ జట్టు ఎలా రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

**ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, రింకూ సింగ్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహమ్మద్ షమీ, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్)

**ఇంగ్లాండ్ జట్టు:**జోస్ బట్లర్ (కెప్టెన్), మార్క్ వుడ్, ఫిల్ సాల్ట్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ స్మిత్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్టన్, బెన్ డకెట్, బ్రైడన్ కార్సే, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, రెహాన్ అహ్మద్.



# 13 ఏళ్ల తర్వాత దేశవాళీ టోర్నీల్లోకి కోహ్లి

టీమ్ఇండియా రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ 13 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో బరిలో దిగనున్నాడు. గతకొంతకాలంగా ఫామ్? లేమితో సతమతమవుతున్న ఈ స్టార్ క్రికెటర్?, తన పెర్ఫామెన్స్?ను మెరుగుపరుచుకునేందుకు సిద్ధమయ్యాడు. 2012లో చివరగా రంజీ మ్యాచ్ ఆడాడు. మళ్లీ ఇన్నేళ్లకు ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో ఆడనున్నాడు. ఇక జనవరి 30 నుంచి రైల్వేస్‌తో జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడు. అంతకుముందు జనవరి 23 నుంచి ఢిల్లీ, సౌరాష్ట్ర మ్యాచ్ మొదలవనుంది. అయితే మెడనొప్పి కారణంగా విరాట్ ఈ మ్యాచ్ ఆడట్లేదు. కానీ రైల్వేస్‌తో మ్యాచ్‌కు మాత్రం అందుబాటులో ఉంటానంటూ ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్‌కు సమాచారం అందించాడు. ఢిల్లీ టీమ్ హెడ్ కోచ్ శరణ్‌దీప్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మరోవైపు అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని టైమ్?లో అందుబాటులో ఉంటే ప్లేయర్లు తప్పకుండా దేశవాళీ లీగ్‌ల్లో ఆడాలని ఇటీవల బీసీసీఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో స్టార్ క్రికెటర్లకు మినహాయింపులు ఉండవని పేర్కొంది. దీంతో రోహిత్ శర్మతో పాటు రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ లాంటి ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో ఆడనున్నారు. గతేడాది 10 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 24.52 సగటుతో కేవలం 417 పరుగులు మాత్రమే చేశాడు. అందులో ఒక శతకం, ఒక హాఫ్ సెంచరీ ఉంది. ఓవరాల్ గా అన్ని ఫార్మాట్లలో కలిపి గతేడాది 32 ఇన్నింగ్స్ ల్లో 21.83 సగటుతో కేవలం 655 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. మరోవైపు, పేలవ ఫామ్?తో ఇబ్బందిపడుతున్న కోహ్లీకి భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ మద్దతుగా నిలిచాడు. కోహ్లీ మంచి ఫిట్?నెస్?తో ఉన్నాడని, అతడు మరికొన్నేళ్లు క్రికెట్ ఆడొచ్చని అభిప్రాయపడ్డాడు. "నేను ఇప్పటికీ కోహ్లీకి మద్దతు ఇస్తున్నాను. 36 ఏళ్ల వయసులో కూడా అతను ఎప్పటిలాగే ఫిట్?గా ఉన్నాడు. అతని ఫిట్?నెస్ స్థాయిలు అద్భుతంగా ఉన్నాయి." అని బంగర్ అన్నాడు.




# నా కుమారుడికి అన్యాయం చేస్తున్నారు

## సంజూ శాంసన్ తండ్రి ఆగ్రహం

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసిన జట్టులో టీమ్ఇండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్?కు చోటు కల్పించకపోవడం క్రికెట్ ప్రియుల్ని ఆశ్చర్యానికి గురి చేసింది. వైట్?బాల్ క్రికెట్?లో సంజు రీసెంట్ ఫామ్ చూస్తే, అతడిని కచ్చితంగా ఎంపిక చేస్తారనే అంతా భావించారు. కానీ అతడిని సెలెక్ట్ చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో కేరళ క్రికెట్ సంఘంపై సంజూ శాంసన్ తండ్రి శాంసన్ విశ్వనాథ్ తీవ్ర ఆరోపణలు చేశారు. విజయ్ హజారే టోర్నీలో ఆడడని సంజూ శాంసన్ శిక్షణా శిబిరం ప్రారంభానికి ముందే తెలియజేశాడని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కేసీఏపై శాంసన్ విశ్వనాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "శిక్షణా శిబిరంలో పాల్గొనని ఇతర ఆటగాళ్లు విజయ్ హజారేలో ఎలా ఆడారు. వాళ్లెవరో నాకు తెలుసు. దానికి కేసీఏ దగ్గర సమాధానం ఉందా?. సంజు కంటే ముందు నా పెద్ద కొడుకు సాలీ కేరళ తరఫున ఆడాడు. అండర్-19 జట్టు తరఫున సెంచరీ చేశాడు. ఆ తర్వాత రంజీ క్యాంప్?కు హాజరైన అతడు మంచి పెర్ఫామెన్స్ ఇచ్చాడు. కానీ అతనికి రంజీ ట్రోఫీ జట్టులో చోటు దక్కలేదు. ఆ తర్వాత కేరళ అండర్-25 జట్టులోకి వచ్చినా అవకాశాలు ఇవ్వలేదు." అని శాంసన్ విశ్వనాథ్ వ్యాఖ్యానించారు. కేరళ క్రికెట్ అసోసియేషన్?లో కొంతమందికి తన కుమారుడు శాంసన్ మీద వ్యతిరేకత ఉందని ఆరోపించారు విశ్వనాథ్. "సంజు కంటే ముందే భారత జట్టుకు ఆడాల్సిన నా పెద్ద కొడుకుకి అవకాశం దక్కలేదు. కేసీఏలో ఉన్న కొద్ది మంది వ్యక్తులు నా కుమారుడికి వ్యతిరేకంగా పనిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకసారి రంజీ మ్యాచ్?లో సంజు రెండు మోకాళ్లకు గాయాలయ్యాయి. అప్పుడు విశ్రాంతి కోసం సెలవు అడగడానికి అప్పటి కేసీఏ అధ్యక్షుడి టీసీ మాథ్యూ వద్దకు వెళ్లాను. అతడితో చాలా గౌరవంగా మాట్లాడాను. కానీ నాతో అతడు వాగ్వాదానికి దిగారు. నాతో చాలా దారుణంగా మాట్లాడారు." అని ఓ ఇంటర్వ్యూలో శాంసన్ విశ్వనాథ్ ఆరోపించారు. "పిల్లలు ఏం పొరపాటు చేశారో నాకు తెలియదు.




# షమి ఫిట్‌గా ఉన్నందుకు ఆనందంగా ఉంది

## భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ

చాలాకాలం తర్వాత టీమిండియా సీనియర్ ఫాస్ట్‌బౌలర్ మహమ్మద్ షమీ మళ్లీ భారత జెర్సీలో కనిపించబోతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ అనంతరం గాయంతో జట్టుకు దూరంగా ఉన్న షమి, ఇప్పుడు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట పునరాగమనం చేయడానికి సిద్ధమయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరుగనున్న టీ20 సిరీస్, వన్డే సిరీస్‌తో పాటు తర్వాత జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కూడా అతడు ఎంపికయ్యాడు. షమి రీ ఎంట్రీపై భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ సంతోషాన్ని వ్యక్తం చేశాడు. షమి జట్టులో చేరడంతో టీమ్ఇండియా బలం మరింత పెరిగిందని ఆయన చెప్పారు. షమి ఫిట్‌గా ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. అతను జస్‌ప్రీత్ బుమ్రా తర్వాత భారతదేశంలో బౌలర్ అని నేను భావిస్తున్నాను. షమి కొంత భయాందోళనతో ఉండవచ్చు, ఎందుకంటే మోకాలి గాయం తర్వాత చాలా కాలం క్రికెట్ ఆడడం. కానీ దేశవాళీ క్రికెట్లో బెంగాల్ తరఫున ఆడడం అతడికి ఎంతో అనుకూలంగా ఉంటుందని నేను నమ్ముతాను. ఈ అనుభవం రాబోయే మ్యాచ్‌ల్లో అతడికి ఎంతో ఉపయోగపడుతుంది. షమి జట్టులోకి రావడం, బుమ్రాపై భారం తగ్గించడంతో టీమ్ఇండియా ప్రదర్శన మెరుగుపడుతుంది. బుమ్రా ఒక ఎండ్ నుంచి, షమి మరో ఎండ్ నుంచి బౌలింగ్ చేయడం విశేషంగా ఉంటుంది. ఈ ద్వయం టెస్టు క్రికెట్లో కూడా సక్సెస్ అయ్యింది" అని గంగూలీ పేర్కొన్నాడు. ఇటీవల ముగిసిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో జస్‌ప్రీత్ బుమ్రా పేస్ బౌలింగ్‌లో పెద్ద భారం మోశాడు.అతను ఎక్కువ పని భారం ఉన్న కారణంగా గాయపడ్డాడు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళన ఉండగా, షమి తిరిగి జట్టులో చేరడం టీమ్ఇండియాకు ఎంతో ఊరట కలిగించిందని చెప్పవచ్చు. ఈవేళ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో బుమ్రా కూడా ఉన్నాడు, అతడు ఫిట్‌గా ఇంగ్లాండ్‌తో మూడో వన్డేలో ఆడనున్నాడు.బుమ్రా, షమి ద్వయం కలిసి రాణించి, భారత్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిపేందుకు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుస్తాం..

# సినిమా




22 బుధవారం జనవరి 2025






## హైదరాబాద్ సీపీ మళ్లీ ఫిర్యాదు చేసిన మాధవీలత

బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు. జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిందని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పానంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు. ఎవరి బతుకుదెరువు వారిదేనని అన్నారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. మాధవీలతను క్షమాపణలు కోరారు. జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పడంతో ఈ వివాదం ముగిసిపోతుందని అంతా అనుకున్నారు. కానీ మాధవీలత మాత్రం జేసీని క్షమించలేదు. ఆ విషయాన్ని ఎంతలా మరిచిపోదామన్న తన వల్ల కావడం లేదని అప్పట్లోనే ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు. ' చాలా ప్రయత్నం చేశా.. కానీ నేను మనిషినే.. నా ఆత్మ గౌరవం మీద జరిగిన దాడి.. నాకున్న బాధను వర్ణించే పదాలు లేవు. ప్రతిక్షణం వేదనతో నిండి ఉంది. కోపం, నిరాశ, ఆవేదన, దుఃఖం.. అన్నీ ఒకేసారి నన్ను కుదిపేస్తున్నాయి.' అని మాధవీలత అన్నారు. ఎన్నోసార్లు ఎందరో తన ఆత్మవిశ్వాసాన్ని చిదిమివేయాలని ప్రయత్నం చేశారని.. పదే పదే ఇవే మాటలన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇటీవల జేసీ ప్రభాకర్ రెడ్డిపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), ఫిలిం ఛాంబర్‌లో మాధవీలత ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు.



# ఏసుబాయిగా రష్మిక

## ఆకట్టుకుంటున్న న్యూగెటప్

పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

# విజయ్ సినిమా టీజర్ రెడీ

ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు. టీజర్‌లో విడుదల తేదీ చెప్పబోతున్నారంటూ.. మే 30 డేట్‌ను మరోసారి గుర్తు చేసింది పీఆర్ టీం. ఇంకేంటి మరి త్వరలోనే వీడీ12 టీజర్ రాబోతుందన్నమాట. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. వీడీ 12లో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. విజయ్ దేవరకొండ ఈ ప్రాజెక్టుతోపాటు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో సినిమా కూడా చేస్తున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది.



## బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం : దిల్‌రాజ్ భార్య

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు. దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా నిర్మాత నవీన్ ఎర్నేని, మైత్రి మూవీస్ కార్యాలయాల్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written